# మా.వి.వే. ప్రాతినిధ్యం వహించిన ఇతర సంఘాల కార్యక్రమాలు

## 2005లో........

1. బెంగుళూరు హేతువాది హెచ్.నరసింహయ్య మృతికి చింతిస్తూ జ.వి.వే. నిర్వహించిన సంతాపసభలు (ఫిబ్రవరి 6న హైదరాబాద్‌లో ఫిబ్రవరి 9న మెదక్ జిల్లా సంగారెడ్డిలో)
2. జనవరి16న జ.వి.వే. గుంటూరులో నిర్వహించిన రాష్ట్రమహాసభలు.
3. జనవరి 15న, హైదరాబాద్‌లో ఫారా, ఐ.హెచ్.ఇ.యు., నిర్వహించిన 'లౌకికవాదం – ఆధునిక ప్రపంచం' పై సదస్సు.
4. మార్చి 3న రంగారెడ్డి జిల్లా తుర్కపల్లిలో జరిగిన సి.వి.రామన్ మెమోరియల్ సైన్స్ క్లబ్ తొలి వార్షిక సభ.
5. మార్చి 16న రంగారెడ్డి జిల్లా డ్వాక్రా సంఘాల సదస్సులో మూఢనమ్మకాల నిర్మూలనకై విక్రమ్, మాజిక్ ప్రదర్శన, ఉపన్యాసం.
6. ఏప్రిల్ 17, 18లలో భారత హేతువాద సంఘాల సమాఖ్య (ఫిరా) నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి మా.వి.వే. నుండి 6 మంది హాజరు.
7. అక్టోబర్ 10న, అనంతపురంలో సుజరె గారి 'ఏ క్రిటికల్ ఎనాలసిస్ ఆఫ్ రెలిజియన్స్' పుస్తకావిష్కరణ సభ.
8. నవంబర్ 1 దీపావళి నాడు తుర్కపల్లి (రంగారెడ్డి జిల్లా)లో సి.వి.రామన్ సైన్సు క్లబ్, మా.వి.వే.ల సంయుక్త నిర్వహణలో 'టపాసులు కాల్చవచ్చు – కాలుష్యాన్ని పెంచవద్దు' అని కోరుతూ బాలల ప్రదర్శన నిర్వహణ.
9. అదే రోజు హైదరాబాద్‌లో వా.ని.ని.ఐ.వే. ఆధ్వర్యంలో 'వాస్తు రాక్షస దహనం' కార్యక్రమం.

## 2006లో......

1. ఏప్రిల్ 7న జ.వి.వే. నిర్వహించిన 'కులం–మతం–సైన్సు' సదస్సు.
2. ఏప్రిల్ 10న 'మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్'వారు నిర్వహించిన ఎ.టి.కోవూర్ 108జయంతి సభ. విక్రమ్ ఉపన్యాసం. మాజిక్ ప్రదర్శన.
3. మే 13, 18 వరకు ఆం.ప్ర.హే.సంఘం హైద్రాబాద్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పునశ్చరణ తరగతులు. మే 18న మా.వి.వే ప్రాతినిధ్యం.
4. జ.వి.వే. జూన్ 8,9,10 తేదీల్లో రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులు. 'సృష్టివాదం – పరిణామవాదం'పై సాంబశివరావు ఉపన్యాసం.
5. కడప జిల్లా మైదుకూరు మండలంలో దళితులపై జరిగిన దాడిని ఖండిస్తూ జై భారత్ నిర్వహించిన ప్రెస్‌మీట్ – డి.హెచ్.ప్రాతినిధ్యం.
6. శీతల పానీయాల నిషేధాన్ని కోరుతూ ఆగస్ట్ 9న సభ – ఆరోగ్యమంత్రికి మెమోరాండం సమర్పణ.
7. ఆగస్ట్ 13న ప్రముఖ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్‌తో కలిసి శీతల పానీయాల నిషేధం కోరుతూ ప్రెస్‌మీట్.
8. ఆగస్ట్ 20న కూల్‌డ్రింక్స్ నిషేధ పోరాట కమిటీ సభ ఏర్పాటు.
9. ఆగస్ట్ 20న సరస్వతి గోరా మృతికి సంతాప సభ.
10. సెప్టెంబర్ 3న పిల్లలపై అమలయ్యే భౌతిక, మానసిక హింసల పర్యవసానాన్ని తెలిపే అధ్యయన శిబిరం. శాస్త్రీయ పరిశీలనాకేంద్రం నిర్వహించింది.
11. సెప్టెంబర్ 9న హైదరాబాద్ రవీంద్ర భారతిలో కూల్‌డ్రింక్ నిషేధం కోరుతూ ప్రజా సంఘాల సభ.
12. సెప్టెంబర్ 30, అక్టోబర్1లలో ఆం.ప్ర.హే.సం.ద్వైవార్షిక సభలు పాలకొల్లులో 'హేతువాదం – మానవవాదం' – బి.సాంబశివరావు ప్రసంగం.

## 2007లో.....

1. ఫిబ్రవరి2 హైదరాబాద్‌లో శాస్త్రీయ పరిశీలనా కేంద్రం వారి [illegible] సదస్సు
2. మార్చి 25న తెనాలిలో గురజాల రాజేశ్వరిగారి వర్ధంతి సభ.
3. మార్చి 11న మహబూబ్‌నగర్‌లో కె.అయ్యన్నగారి స్వగృహ ప్రవేశం సందర్భంగా సభ.
4. ఏప్రిల్ 27,28 లలో భారత హేతువాద సంఘాల సమాఖ్య జాతీయ మహాసభలు పూనేలో. మా.వి.వే.నుంచి 9మంది హాజరు.
5. జూన్ 6న హైదరాబాద్‌లో హేతువాద సంఘం సభలు.
6. ఆగస్ట్ 10న 'తస్లీమా'పై ఎం.ఐ.ఎం. సభ్యుల దాడికి నిరసనగా హైదరాబాద్‌లో సభ.
7. ఆగస్ట్ 8న కరీంనగర్ జిల్లా శాఖ హైదరాబాద్‌లో 'తస్లీమా'పై దాడిని నిరసిస్తూ మా.వి.వే., భా.నా.స., ఎం.ఆర్.పి.ఎస్. తదితర మిత్రసంఘాల కార్యకర్తల రాస్తారోకో ఉద్యమం.
8. ఆగస్ట్ 12న ఇంకొల్లులో హేతువాది స్వర్ణోత్సవ సభలు. మా.వి.వే. నుండి 6గురు హాజరు.
9. సెప్టెంబర్ 30 – 'రామసేతు వివాదం – నిజానిజాలు'పై హైదరాబాద్‌లో జె.వి.వి. సభ.
10. అక్టోబర్ 7 – ఒంగోలులో ఆం.ప్ర.హే.సంఘం నిర్వహించిన 'రామసేతు వివాదం–శాస్త్రీయపరిశీలన'పై సభ.

## పెళ్ళిళ్ళు

నవసమాజ నిర్మాణానికి కుల,మతాలు ప్రధాన అడ్డంకి అన్నది మా.వి.వే. వుద్దేశం. అందుకే కుటుంబ నిర్మాణానికి ప్రధాన అవసరంగా వున్న 'పెళ్ళి'ళ్ళ కోసం 'నవతరం పెళ్ళి వేదిక' అనే విభాగాన్ని మా.వి.వే. నడుపుతోంది. ఆ విభాగం ఆధ్వర్యంలో జరిగిన కొన్ని పెళ్ళిళ్ళను, మా.వి.వే. ప్రతినిధులు పాల్గొన్న పెళ్ళిళ్ళను క్రింద ఇస్తున్నాను.

1. 29-05-05న మహబూబ్‌నగర్ జిల్లా బండరపల్లిలో బి.అంజయ్య (అన్వేష్), జి.క్రాంతిలకు జరిగిన సంప్రదాయ వ్యతిరేక వివాహానికి మా.వి.వే. తరుపున ఎం.ఎస్.ఎన్.మూర్తి(విశాఖపట్నం), బి.సాంబశివరావు హాజరయ్యారు.
2. 30-06-05 నల్గొండజిల్లా వాయుసింగారంలో కవిత–చందుల పెళ్ళి జరిగింది. నాగభూషణం, సాంబశివరావులు మా.వి.వే. తరపున హాజరయ్యారు.
3. 27-02-05న హైదరాబాద్‌లో నవతరం పెళ్ళివేదిక ద్వారా విశ్వమైత్రి–అశోక్ చక్రవర్తిలకు పెళ్ళి
4. 24-07-05 హైదరాబాద్‌లో మల్లాది సుబ్బమ్మ గారి నిర్వహణలో జరిగిన రవికుమార్,క్రాంతి లపెళ్ళి.
5. 16-09-07న హైదరాబాద్‌లో విజయగోపాల్ – ఝాన్సీలకు జరిగిన నవతరం పెళ్ళి
6. 9-12-07న నవతరం పెళ్ళివేదిక ద్వారా జరిగిన సునీత–గౌతమ్‌ల పెళ్ళి

## మిత్రుల్ని కోల్పోయాం

ఈ మూడేళ్ళకాలంలో మనం ముఖ్యమైన కొందరు స్నేహితుల్ని కూడా కోల్పోయాం. 5-10-2004న హేతువాది కఠారి ప్రభాకరరావుగారు భీమవరంలో హత్యకు గురికాగా, 19-08-06నాడు నాస్తికకేంద్రం నాయకురాలు సరస్వతీగోరా మరణించారు. భా.నా.స.మిత్రుడు సతివాడ అప్పల స్వామి 20-09-06న అనారోగ్యంతో విజయనగరంలో మరణించగా, 24-12-06న హేతువాద, మానవవాద ఉద్యమకారుడు ముప్పాళ్ళ బసవపున్నారావు అనారోగ్యంతో కనుమరుగయ్యారు. 13-04-07న డా॥మిత్రా, 18-04-07న చార్వాకాశ్రమాధిపతి బి.రామకృష్ణ, 05-08-07 అనంతపురం హేతువాద